బలగం ప్రఖ్యాతి మరింత ముందుకు తీసుకెళ్లాలి

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న అధినేత ఆగమరావు, సీఐ కుమారస్వామి

తాండూర్, జనవరి 12 : విద్యాభారతి బలగం టీం ప్రఖ్యాతిని మున్ముందు సేవా దృక్పథంతో సామాజిక కార్యక్రమాలతో మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆ విద్యా సంస్థల అధినేత సురభి ఆగమరావు అన్నారు. అపూర్వ విద్యార్థి, కీర్తి శేషులు రాచ కొండ లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం, బలగం క్రికెట్ లీగ్ ఆధ్వర్యంలో నిర్వ హించిన క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమం ఆదివారం తాండూర్ పోలీస్ సర్కిల్ కార్యాలయ ఆవరణలోని మైదానంలో నిర్వహించారు. ముఖ్యఅతి థిగా ఆగమరావు పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రారంభం నుంచి నేటి వరకు అపూర్వ విద్యార్థులు పాఠశాల పేరు ప్రఖ్యాతలు, ఉద్యోగ, ఉపాధి, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావ డం అభినందనీయమన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు, ట్రోఫీ అందజేశారు. కార్యక్రమంలో సీఐ కుమారస్వామి, పాఠశాల డైరెక్టర్ సురభి శరత్ కుమార్, పూర్వ ప్రధానోపాధ్యాయుడు, పీఈటీ పెండ్యాల రాధాకిష న్‌రావు, శ్రీనివాస్, నిర్వాహకులు, అపూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు ఆర్థిక సాయం అందిస్తాం

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నస్పూర్ రెడ్డి పరివార్ సంఘం నాయకులు

సీసీసీ నస్పూర్, జనవరి 12 : రెడ్డి కులస్తుల్లోని పేదలకు ఆర్థికంగా, విద్యా పరంగా సాయం చేస్తామని రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. నస్పూర్ మున్సిపాలిటీ రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం 2025 నూతన క్యాలెండర్‌ను ఆదివారం సీసీసీలోని మల్లారెడ్డి ఫంక్షన్ హాలులో ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల ఎన్నికైన రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం కమిటీ పరిచయ కార్యక్రమాన్ని చేపట్టారు. గౌరవాధ్యక్షుడు అను మాండ్ల వెంకట్‌రెడ్డి, అధ్యక్షుడు మోతె రాఘవరెడ్డి, జిల్లా కార్యదర్శి గొట్టం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. సంఘం స్థాపించినప్పటి నుంచి అనేక సహాయ, సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షుడు దూదిపాల విజయపాల్‌రెడ్డి, సలహాదారులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాకాల మహిపాల్‌రెడ్డి, కోశాధికారి చెరుకు చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కెడిక ప్రకాశ్‌రెడ్డి, పుప్పిరెడ్డి బాపురెడ్డి, కార్యదర్శులు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు, అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

టీఎన్జీవో కాలనీలో ముగ్గుల పోటీలు



విజేతకు బహుమతి అందజేస్తున్న టీఎన్జీవోస్ అధ్యక్షుడు శ్రీహరి

సీసీసీ నస్పూర్, జనవరి 12: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నస్పూర్ టీఎన్జీవోస్ కాలనీలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. టీఎన్జీవో సంఘం, హౌసింగ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, ఆసోసియేట్ జిల్లా అధ్యక్షుడు సీపతి బాపురావు, స్థానిక కౌన్సిలర్ సీపతి సుమతీమల్లేశ్ ప్రారంభించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఉత్సా హంగా రకరకాల రంగులతో ముగ్గులు వేశారు. సీనియర్ విభాగంలో సుమ లత(ప్రథమ), రజిత(ద్వితీయ), రవళి(తృతీయ), జూనియర్ విభాగంలో అక్షర(ప్రథమ), నవ్య(ద్వితీయ), యుక్త(తృతీయ) గెలుపొందారు. వీరికి నిర్వాహకులు బహుమతులు అందించారు. పాల్గొన్న వారందరికీ కన్సోలే షన్ బహుమతులు అందజేసి, అభినందించారు. కన్వీనర్‌గా సంఘ సేవ కుడు గుండేటి యోగేశ్వర్, న్యాయ నిర్ణేతలుగా సునీత, అరుణ, స్వప్న, సత్య వతి వ్యవహరించారు. టీఎన్జీవోస్, హౌసింగ్ సొసైటీ నాయకులు పొన్న మల్లయ్య, కేజీయా రాణి, మోసిన్ అహ్మద్, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్, జనవరి 12 : మంచిర్యాల పట్టణంలోని ఐదోవార్డులో కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. వీ అంజలి(ప్రథమ), సీహెచ్ అమ ర(ద్వితీయ), ఎం అరుణ(తృతీయ)తో పాటు, ఐదుగురికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు.

ఎస్టీపీపీకి మరో రెండు పురస్కారాలు

న్యూఢిల్లీలో అవార్డులు అందుకుంటున్న ఎస్టీపీపీ ప్రతినిధులు

జైపూర్, జనవరి 12 : జైపూర్‌లోని సింగరేణి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం.. శనివారం మరో రెండు అత్యుత్తమ పురస్కారాలు అందుకున్నట్లు ఈడీ రాజ శేఖర్ తెలిపారు. 'సేఫ్టీ ఎక్స్‌లెన్స్' థర్మల్ పవర్ సెక్టార్ విభాగంలో 2025కు గాను 'గ్రీన్ ఎన్విరో సేఫ్టీ అవార్డు', అలాగే ఎస్సీసీఎల్ కొత్తగూడెం రెన్యూవ బుల్ ఎనర్జీ సెక్టార్ విభాగంలో 'గోల్డ్ అవార్డు' అందుకున్నటుల వెల్లడిం చారు. న్యూఢిల్లీలో శనివారం జరిగిన కార్యక్రమంలో గౌరవ అతిథి వివేక్ శ్రీవాత్సవ (ఐపీఎస్) ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్, హోంగార్డ్స్ డైరెక్టర్ చేతుల మీదుగా కంపెనీ ప్రతినిధులు డీజీఎం పంతుల, ఎస్ఈ సేఫ్టీ పులి సురేశ్ ఈ పురస్కారాలను అందుకున్నట్లు చెప్పారు. ఈ పురస్కారాలు జీరో యాక్సిడెంట్స్, సురక్షిత ప్రణాళికలు, ఆధునిక సాంకేతికత వినియోగంపై లభించినట్లు వెల్లడించారు. పురస్కారాలు అందుకోవడంపై సింగరేణి డైరె క్టర్ బలరాం, ఈఅండ్ఎం డైరెక్టర్ సత్యనారాయణ ఉద్యోగులపై ప్రశంసలు కురిపించారు. ఇదే ఉత్సాహంతో ముందుకుసాగాలని సూచించారు.

బొగ్గు వెలికితీసేందుకే ఓపెన్‌కాస్టులు

బెల్లంపల్లి, జనవరి 12 : బెల్లంపల్లి పట్టణ నడిబొడ్డున రూ.వేల కోట్ల బొగ్గు నిక్షేపాలను వెలికితీయడంలో భాగంగానే సింగరేణి యాజమాన్యం శాంతిఖని, శ్రావణ్‌పల్లి ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులను తెరమీదకు తీసుకువచ్చిం దని పలువురు వక్తలు పేర్కొన్నారు. బెల్లంపల్లి శాంతిఖని, శ్రావణ్‌పల్లి ఓపె న్‌కాస్టులకు వ్యతిరేకంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఓపెన్‌కాస్టుల వ్యతిరేక కమిటీ జేఏసీ కన్వీ నర్ టీ మణిరామ్‌సింగ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిం చారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సింగరేణి ఎక్స్‌ప్లోరేషన్ విభాగం నివేదికలే దీనిని బలపరుస్తున్నాయని వివరించారు. ప్రస్తుతం విద్యుత్‌కు ఉన్న డిమాండ్ కారణంగా అపారమైన బొగ్గు నిక్షేపాలను వెలికితీసేందుకే యాజమాన్యం సమాయత్తమవుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాతరి స్వామి, చాంద్‌పాషా, కొయ్యల ఏమాజీ, అంబాల మహేందర్, కారుకూరి రాంచందర్, నీరటి రాజన్న, గోగర్ల శంకర్, గద్దల నారాయణ, కౌన్సిలర్లు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు, ప్రగతి శీల మహిళా సంఘం సభ్యులు, అరుణోదయ, సాంస్కృతిక సమాఖ్య సభ్యులు, ఓపెన్‌కాస్టు వ్యతిరేక కమిటీ నాయకులు పాల్గొన్నారు.

నస్పూర్ : సమీకృత జిల్లా కార్యాలయంలో..

హాజీపూర్ : విద్యార్థిని సన్మానిస్తున్న జడ్జి శివరాంప్రసాద్

తాండూర్ : దుప్పట్లు పంపిణీ చేస్తున్న సంతోష్

ఘనంగా వివేకానంద జయంతి

చింతలమానేపల్లి : వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆరె కులస్తులు, నాయకులు

కెరమెరి : స్వామి వివేకానంద చిత్రపటం వద్ద పూజలు చేస్తున్న విద్యార్థులు

నస్పూర్/దండేపల్లి/చింతలమానేపల్లి/ కాగజ్‌నగర్/తాండూర్/కెరమెరి/హాజీపూర్/ కౌటాల, జనవరి 12 : మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. నస్పూర్‌లోని సమీ కృత జిల్లా కార్యాలయంలో జిల్లా యువజన క్రీడా అధికారి రాజ్‌వీరు ఆధ్వర్యంలో జాతీ య యువజన అవార్డు గ్రహీత సత్తయ్య, మార్వాడీ సంస్థ, బ్లడ్ డొనేషన్ స్వచ్ఛంద సంస్థలు, పలు రంగాల్లో సేవ చేసిన వారికి జ్ఞాపికలు అందజేశారు. హాజీపూర్ మండలం దొనబండ జడ్పీ పాఠశాల విద్యార్థిని గుడెల్లి నిహారిక ఎన్‌సీసీ కేడెట్‌గా ప్రతిభ చూపగా, ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి పీ శివరాంప్రసాద్ సన్మానించి, అభినందించారు. హాజీపూర్ మండల కేంద్రంలోని నెహ్రూ యువ కేంద్రం ఆధ్వ ర్యంలో.., కౌటాల మండల కేంద్రంలోని ఆరె సంక్షేమ సంఘం భవనంలో.., దండేపల్లి మండల కేంద్రంతో పాటు రెబ్బెన్‌పెల్లి, కొండాపూర్ గ్రామాల్లో వేడుకలు నిర్వహిం చారు. చింతలమానేపల్లి మండల కేంద్రం లోని శివాజీ చౌక్ వద్ద ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య, ఆరెకుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, ఆరెకుల సంఘం పెద్దలు, యువకులు ఎల్ములే మల్లయ్య, డుబ్బుల మురళి, పిప్రే సురేశ్, టోంబ్రే మారుతి, కొంపరి గురువులు, బాలయ్య, సత్తయ్య, చౌదరి సంజీవ్, ప్రవీణ్, శేఖర్, అంజన్న, పోశన్న, సతీశ్, ప్రభాకర్, సునీల్, తిరుపతి, నానయ్య, సాయి, కార్తీక్.., కాగజ్‌నగర్ పట్టణంలోని వినయ్‌గార్డెన్ సమీ పంలోని సీనియర్ సిటిజన్ కార్యాలయంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యాదర్శి మార్త సత్య నారాయణ, నాయకులు కోటేశ్వర్ రావు, ఆకుల నాగేశ్వర్ రావు, నర్సింహులు, రమ ణయ్య, రాంబాబు.., కెరమెరి మండలం లోని సావర్‌ఖేడ ప్రభుత్వ పాఠశాలలో హెచ్ ఎం కడేర్ల రంగయ్య, రేణుక, కృష్ణ, హరి, రంజిత్, అక్షర, స్వాతి, కార్తిక్.., తాండూర్ లోని కిష్టంపేట, తంగళ్లపల్లి, తాండూర్ బస్టాండ్ ఏరియాలో 25 కుటుంబాలకు అభి నవ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్య క్షుడు కేశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బ్లాంకెట్లు పంపిణీ చేశారు. సభ్యులు ఏమూర్ల ప్రవీణ్, చల్లూరి రాజేందర్, జాడి ప్రశాంత్, జే కిరణ్, మైలారపు మధుసూదన్, కోంక ముట్టి సాహితి, మైలారపు అక్షయ, జాహ్నవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇండ్ల పంపిణీలో కాంగ్రెస్ నాయకులు చేతివాటం

- అనర్హులను అర్హులుగా గుర్తించారు
- పున:సమీక్ష జరిపి, తప్పులను సవరించాలి
- బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకుల డిమాండ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు

మందమర్రి, జనవరి 12 : మందమర్రి మున్సిపాలిటీలో జరిగిన డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీలో తీవ్ర అవకతవకలు చోటు చేసుకున్నాయని, కాంగెస్ నాయకులు చేతి వాటం ప్రదర్శించారని బీఆర్ఎస్, టీబీజీకే ఎస్ నాయకులు ఆరోపించారు. స్థానిక టీబీ జీకేఎస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేరుల సమావేశంలో బీఆర్ఎస్ పట్ట ణాధ్యక్షుడు జే రవీందర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కేంద్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఓ రాజశే ఖర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంగల తిరుపతి రెడ్డి, బండారు సూరిబాబు మాట్లాడారు. నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే సదుద్దేశ్యంతో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణా నికి శ్రీకారం చుట్టారన్నారు. అలాంటి ఇండ్ల పంపిణీ పూర్తిగా లోపభూయిష్టంగా జరిగిం దని, గతంలో సర్వే చేసి తయారు చేసిన అర్హుల జాబితాను పక్కన పెట్టి, మళ్లీ సర్వే పేరిట కాంగ్రెస్ నాయకుల జోక్యంతో అను కూలమైన వారికి కేటాయించారని ఆరోపిం చారు. ఇండ్ల పంపిణీపై చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ పున:సమీక్ష జరిపి, తగిన చర్యలు తీసు కుంటారని వేచి చూసినట్లు పేర్కొన్నారు. వారం గడచినా, సోషల్ మీడియా వేదికగా తీవ్ర ఆరోపణలు వచ్చినా ఎలాంటి స్పందనా లేదని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కలె క్టర్‌తో పాటు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. మున్సి పాలిటీలో సుమారు పది వేల మంది నిరుపే దలుండగా, కేవలం 253 మందికే ఇండ్లను కేటాయించడంలో ఆంతర్యమేమిటని వారు ప్రశ్నించారు.

ప్రమాదకరంగా ఉన్న ఫ్లెక్సీలు తొలగించాలి..

మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని రహదారులపై ప్రధాన కూడళ్ల వద్ద వ్యాపా రులు, రాజకీయ పార్టీల నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ప్రమాదకరంగా తయారయ్యాయని బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు తెలిపారు. ఫ్లెక్సీల మూలంగా మూలమలుపుల వద్ద వచ్చిపోయే వాహ నాలు కనిపించడంలేదని, ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఊరు మందమర్రి చెరువు మినీ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ట్యాంకుబండ్ అందాలను కలపించకుంగా చేసిందని, ప్రభుత్వ స్థలంలో ఫ్లెక్సీ ఎలా ఏర్పాటు చేస్తారని వారు ప్రశ్నించారు. బీఆర్ ఎస్, టీబీజీకేఎస్ నాయకులు బడికెల సంప త్‌కుమార్, ఎండీ అబ్బాస్, మేడిపల్లి మల్లేశ్, బర్ల సదానందం, ఎండీ ముస్తఫా, పల్లె నర్సింగ్, బెల్లం అశోక్, మొగురం శ్రీనివాస్, రాజనర్సు, సోషల్ మీడియా ఇన్‌చార్జి సీపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

కెరమెరి, జనవరి 12: క్రీడల్లో గెలుపోటములు సహజ మని, యువత క్రీడానైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఉత్తమ క్రీడా కారులుగా ఎదగాలని మాజీ ఎంపీపీ పెందోర్ మోతీరాం, మాజీ జడ్పీటీసీ దుర్పతాబాయి, మాజీ వైస్ ఎంపీపీ అబుల్ కలాం అన్నారు. మండలంలోని చిన్న సాకడ(శ్యాం రావ్ గూడ)లో ఆదివారం స్వర్గీయ శ్రీ పెందోర్ జంగు పటేల్ స్మారక కబడ్డీ పోటీలు ప్రారంభించారు. అంతకు ముందు పెందోర్ జంగు పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పెందోర్ ఆనందరావ్, మాజీ సర్పం చులు పెందోర్ జలపతిరావ్, సుమిత్రాబాయి, జగన్నాథ్ రావ్, గ్రామ పటేల్ దంబీరావ్, మాలీ సంఘం నాయకులు సెండే నారాయణ, ఆదివాసీ నాయకులు రాంచందర్, భగ వంతరావ్, నిర్వాహకులు పెందోర్ మాణిక్‌రావ్, శంకర్, సోము, వినేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ ఆధ్వర్వంలో సైకిల్ పోటీలు

హాజీపూర్, జనవరి 12 : సంక్రాంతిని పురస్కరించుకొ ని హాజీపూర్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్వంలో 14న ఉదయం 9 గంట లకు సైకిల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆది వారం తెలిపారు. గుడిపేట శివారులోని బుగ్గగట్టు ఆంజ నేయ స్వామి విగ్రహం ఎదురుగా జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న గ్రౌండ్‌లో పోటీలు ఉంటాయని పేర్కొన్నా రు. 10వ తరగతిలోపు విద్యార్థులకు నాలుగు విభాగాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్గొనే వారు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ వెంట తీసుక రావాలని, వివరాలకు 99080 74636 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

హాజీపూర్, జనవరి 12 : మండలంలోని ముల్కల్ల, వేంపల్లి గ్రామాల్లో క్రికెట్ పోటీలు నిర్వహించారు. అనం తరం విజేతలకు ట్రోఫీలను అందజేశారు. హాజీపూర్ తహ సీల్దార్ శ్రీనివాస్ రావ్ దేశ్ పాండే, సబ్ ఇన్‌స్పెక్టర్ గోపతి సురేశ్, ఆయా గ్రామాల కార్యదర్శులు, యువకులు, క్రీడా కారులు పాల్గొన్నారు

బెజ్జూర్‌లో డప్పుల ర్యాలీ

బెజ్జూర్, జనవరి 12 : మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోండ్ర బ్రహ్మయ్య ఆధ్వ ర్యంలో డప్పులతో ర్యాలీ తీశారు. హైదరాబాద్‌లో ఫిబ్ర వరి 7న లక్ష డప్పులు.. వేల గొంతుకలు కార్యక్రమంలో మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి తిరుపతి, శ్రీశైలం, శ్రీనివాస్ తది తరులు నాయకులు పాల్గొన్నారు.

16న బహిరంగ వేలం

రెబ్బెన, జనవరి 12 : రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామ శివారులో కొలువైన బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవ స్థానంలో ఫిబ్రవరి 11వ నుంచి 13వ తేదీ వరకు జరిగే జాతరలో కొబ్బరికాయలు పూజా సామగ్రి అమ్ముకోవడం, తైబజార్, ప్రసాదం, వాహనాల పార్కింగ్, కొబ్బరి ముక్కల హక్కు కోసం 16వ తేదీన బహిరంగ వేలం నిర్వ హించనున్నట్లు ఆలయ ఈవో బాపిరెడ్డి ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. పాల్గొనేవారు రూ.50 వేలు డిపాజిట్ చేయాలని, ఉదయం 10 నుంచి 1 గంట వరకు డిపాజిట్లు స్వీకరించనున్నామని పేర్కొన్నారు.

చదరంగంతో మేధాశక్తి పెంపు

పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

మందమర్రి, జనవరి 12 : చదరంగం ఆలోచనా విధా నంలో మార్పు తెస్తుందని, మేధా శక్తిని పెంపొందిస్తుందని మందమర్రి ఏరియా జీఎం జీ దేవేందర్, సీఐ శశీధర్ రెడ్డి, చదరంగం అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ సిరాజ్ ఉర్ రహమన్ పేర్కొన్నారు. స్వామీ వివేకానంద జయం తిని పురస్కరించుకొని పాలచెట్టు ఏరియాలోని శ్రీపంచము ఖి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో టీమ్ పంచ ముఖి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిం చిన ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల చదరంగం పోటీలను ప్రారంభించారు. వేంకటేశ్వర ఆలయ ప్రధాన పూజారి అనంతచార్యులు, మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, పంచముఖి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కృష్ణచైతన్య ఆచార్య, కమిటీ సభ్యులు డీ శంకర్ రావు, చదరంగం ఉమ్మడి జిల్లా అసోసియేషన్ చైర్మన్ ఈగ కనకయ్య, అర్బిటర్ కల్పన, ఆర్గనైజర్స్ ఎం రవీందర్, శివ కృష్ణ, సమ్మయ్య, వామన్‌రావు, ఎం శృతి పాల్గొన్నారు.

విధుల్లో రాణిస్తేనే గుర్తింపు

దండేపల్లి, జనవరి 12 : విధుల్లో రాణిస్తూ సమాజ శ్రే యస్సుకు కృషి చేసిన ఉద్యోగులకు అన్ని విధాలా గుర్తింపు వస్తుందని మున్నూరు కాపు మండల అధ్యక్ష, కార్యద ర్శులు బొలిశెట్టి రాజన్న, పోలంపెల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. దండేపల్లి మండల కేంద్రంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యో గాల్లో చేరిన పలువురిని ఆదివారం సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. సంఘ ఉపాధ్యక్షులు కొండు జనార్దన్, కుంచె కిషన్, అన్నం సత్యనారాయణ, అప్పాల మనోహర్, గుర్రం గంగన్న, గాండ్ల సత్యనారాయణ, జాబు సుగుణా కర్, పసర్తి సత్తయ్య, కొండు రామన్న న్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వాంకిడి, జనవరి 12 : సంక్రాంతి సెలవుల్లో దొంగత నాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ఆదివారం మాట్లా డారు. సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి, ఊళ్లకు వెళ్లే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విలువైన వస్తువులు, నగదు ఇళ్లలో ఉంచవద్దని తెలిపారు.

దవాఖానలు నిర్మించాలి

శ్రీరాంపూర్, జనవరి 12 : సింగరేణిలో సూపర్ స్పెషా లిటీ దవాఖానలు నిర్మించాలని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో 200 పడకల సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మించి, 11న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారని పేర్కొన్నారు. వెంటనే సింగరేణిలో కేంద్ర కోలిండియా యాజమాన్యం, ప్రభుత్వం నిర్మించాలని డిమాండ్ చేశారు.

జాతీయస్థాయి క్రీడలకు మేనేజర్లు

రెబ్బెన, జనవరి 12 : జాతీయస్థాయి సీనియర్ చెపక్ తక్రా క్రీడా పోటీలకు పురుషులు, మహిళల జట్ల మేనేజర్లుగా రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన రామకృష్ణరెడ్డి, పర్లపల్లి శిరీష ఎంపికైనట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసరెడ్డి ఆదివారం తెలిపారు. ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు హనుమకొండలోలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న 34వ సీనియర్ జాతీయస్థాయి పోటీలకు వీరు ఎంపికైనట్లు పేర్కొన్నారు. వీరికి ఉమ్మడి ఆదిలాబాద్ ఒలిం పిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ నారాయణరెడ్డి, చెపక్ తక్రా ఎగ్జి క్యూటివ్ మెంబర్లు భాస్కర్, మల్లేశ్, బాల్ బ్యాడ్మింటన్ అసో సియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్ తిరుపతి, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు మహేందర్‌రెడ్డి, మారిన వెంకటేశ్వర్లు, యూ శంకర్, చందర్, సతీశ్, సాంబయ్య, జీ మల్లేశ్, హరి లాల్, శ్రీధర్, అనిల్‌గౌడ్ అభినందనలు తెలిపారు.

ఆర్ఎంపీ, పీఎంపీల సంక్షేమానికి కృషి

చింతలమానేపల్లి, జనవరి 12 : ఆర్ఎంపీ, పీఎంపీల సంక్షేమానికి కృషి చేస్తామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పీ అజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేశ్, ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మెహరాజ్ హుస్సేన్, వాంకిడి, పెంచికల్‌పేట్, బెజ్జూర్, చింతలమానే పల్లి మండలాల అధ్యక్షులు వినోద్, చారి, విస్పాస్, చౌదరి హరి, నాయకులు బొజ్జ హరికృష్ణ, దుర్గం శంకర్, జూని యర్ శేఖర్, చౌదరి చందు, లక్ష్మణ్ గౌడ్, దిలీప్, సత్పుతే తిరుపతి, సదాశివ్, తదతరులు పాల్గొన్నారు.

పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలి

దహెగాం, జనవరి 12 : ప్రజలు ప్రశాంత వాతావర ణంలో సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఎస్ఐ కందూరి రాజు సూచించారు. కోడి పందేలు, పేకాట, ఇతరాత్ర అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా కుటుంబ సభ్యులతో సాంప్రదాయ పద్ధతిలో పండుగ నిర్వహించుకో వాలని తెలిపారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

రెబ్బెన, జనవరి 12: రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామా నికి చెందిన గురులే సునీత (20) దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రెబ్బెన ఎస్ఐ చంద్రశేఖర్ తెలి పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గంగాపూర్ గ్రామానికి చెందిన గురులే కమలాబాయి, ఆనంద్ దంపతుల కుమార్తె సునీత లక్షేటిపేటలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఇటీవల ఇంటికి వచ్చింది. ఈ నెల 6న ఇంట్లో ఏ పని చేయ కుండా ఫోన్ మాట్లాడుతూ, టీవీ చూస్తూ ఉండడంతో తల్లి దండ్రులు మందలించి వ్యవసాయ పనులకు వెళ్లారు. పనులు ముగించుకొని రాత్రి ఇంటికి రాగా, సునీత ఇంట్లో మంచంపై అచేతన స్థితిలో కనిపించింది. దగ్గరకు వెళ్లి చూడగా నోట్లో నుంచి తెల్లని నురగలు వస్తుండడం, పురుగుల మందు వాసన రావడంతో వెంటనే కాగజ్‌నగర్‌లోని ప్రైవేట్ హాస్పిట ల్‌కు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం మంచి ర్యాలలోని ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించగా, అక్కడ చికిత్స పొందుతూ సునీత ఆదివారం రాత్రి మృతి చెందింది. కమ లాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వ హిస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

మందలించిందని.. చిన్నమ్మ హత్య

జన్నారం, జనవరి 12 : జన్నారం మండలం దేవునిగూడ పంచాయతీ పరిధి కొత్తూర్‌పల్లె గ్రామానికి చెందిన ఒంటరి మహిళ మాడావి కౌసల్య(57)ను తన అక్క కొడుకు కుర్సింగ్ కృష్ణ గోడ్డలితో నరికి చంపాడని ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్